https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
బుధవారం/డిసెంబర్/21/2022
https://vijayamdaily.com



# ఖమ్మంలో నేడు..
# విజయ శంఖారావం



-హాజరుకానున్న మాజీ సీఎం చంద్రబాబు నాయుడు లక్ష మందితో సభను విజయవంతం చేయబోతున్నాము
రాబోయే ఎన్నికల కు చంద్రబాబు ఖమ్మం నుంచే -విజయ శంఖారావం పూరించబోతున్నారు
విజయ శంఖారావం సభ ద్వారా చంద్రశేఖర,బాబు తెలుగుదేశం - క్యాడర్‌కు దిశానిర్దేశం చేయబోతున్నారు
విలేకర్ల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం నగరం పసుపుమయమైంది.. సర్ధార్ పటేల్ స్టేడియం పచ్చతోరణమైంది.. ఖమ్మం జిల్లాకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్న సందర్భంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయగా, ఈ సభను సక్సెస్ చేసేందుకు టీడీపీ పార్టీ నాయకులు విశ్వప్రయత్నం చేస్తున్నారు. సుమారు లక్షన్నర జన సమీకరణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ కౌటట్లు, హోర్డింగ్ లు, ప్లెక్సీలను ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతమైన కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం సరిహద్దు వద్ద చంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరీ ముఖ్యంగా వేలాధి మంది



జనంను నాయకన్ గూడెం తీసుకెల్లి అక్కడ నుంచి చంద్రబాబును తోడుకుని భారీ మోటర్ సైకిల్ ర్యాలీగా ఖమ్మం వరకు చేరుకో వాలని ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే కూసుమంచి మండలంలోని కేశ్వాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహాన్ని చంద్రబాబు ప్రారం భించనున్నారు.

మిగతా 2లో..



# అతి వేగానికి..
# కళ్లెం వేయాలి..



-వేగంగా బైకులు నడుపుతున్న యువత
-బెంబేలెత్తిపోతున్న పట్టణ ప్రజలు
-రణఘోణ ధ్వనులతో మారుమోగుతున్న పట్టణాలు
-పోలీసులు దృష్టి సారించాలి

3లో..

రాష్ట్రంలో 'అలిబాబా నూరు దొంగలు'
# పాలన



-అవినీతి అక్రమాలకు నిలయం తెలంగాణ సర్కార్
-కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రూ. 12వేల కోట్ల చేతులు మారాయి
-సీఎం కేసీఆర్ ప్రభుత్వంపై మండిపడిన రిటైర్డ్ ఐఏఎస్ మురళి

2లో..

## సర్వమతాల అభివృద్దే సీఎం
# కేసీఆర్ లక్ష్యం

-రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడ లేవు
-దేశంలో ఎక్కడ లేని విధంగా అన్ని పండుగలను గౌరవించి ప్రభుత్వమే నిర్వహిస్తుంది
-క్రిస్మస్ దుస్తులను లాంఛనంగా పంపిణీ ప్రారంభం
-కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి పువ్వాడ

2లో..



# ఖమ్మంలో నేడు విజయశంఖారావం

(మొదటిపేజీ తరువాయి)

కాగా అక్కడ టీడీపీ నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఎక్కడ చూసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు వెలవడంతో ఖమ్మం నియోజకవర్గంలో టీడీపీ పునర్వభవం వచ్చే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.

**లక్షన్నర మందితో బహిరంగ సభ : కూరపాటి వెంకటేశ్వర్లు**

తెలంగాణ లో టిడిపి పునర్ వైభవానికి విజయశంఖారావం సభ కలిసి వస్తుందని టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఖమ్మం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల్లో అధికార పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, కనీసం ఒకరు కూడా ఈ ప్రభుత్వంపై ఇష్టంగా లేరని అన్నారు. ఖమ్మంకేంద్రంగా సమరశంఖారావు పూరిస్తామని తెలిపారు. సీఎం కీసీఆర్ ఈ బహిరంగ సభకు హాజరవుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల లో అన్ని సామాజిక వర్గాలు చంద్రబాబుతో కలసి నడవబోతున్నాయని, తెలంగాణ లో టిడిపి కి పునర్ వైభవం ఖాయమని అన్నారు. చంద్రబాబు సభకు జనం స్వచ్ఛందంగా తరలిస్తున్నారని తెలిపారు. సుమారు లక్ష నుంచి లక్షన్నర మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలివస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా టీడీపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామగ్రామానా ముమ్మరంగా ప్రచారం చేశామని అన్నారు. లక్షలాధి కరపత్రాలతో ఇంటింటికి తెలుగుదేశం నినాదంతో ప్రచారం చేశామన్నారు. అలాగే సర్ధార్ పటెల్ స్టేడియం మొత్తం పసుపుమయమైందని అన్నారు. జాతీయ రహధారులతో పాటు గ్రామీణ రహదారులు వారి గా పెద్దపెద్ద హెూర్డింగ్, ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రచారాన్ని చూసి ఇప్పటి వరకు నిస్తేజంగా ఉన్నా నాయకులు, కార్యకర్తలు కూడా మేము తెలుగుదేశం పార్టీలోకి వస్తామని చెబుతున్నారని తెలిపారు. ప్రజలందరు పార్టీలకు అతీతంగా రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు, రాష్ట్ర పార్టీ నాయకులు హాజరైయ్యారు.

# సర్వమతాల అభివృద్దే సీఎం కేసీఆర్ లక్ష్యం

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

దేశంలో ఎక్కడా లేని విధంగా, తెలంగాణ రాష్ట్రంలో అన్ని పండుగలను ప్రభుత్వమే ఘనంగా నిర్వహిస్తుందని, క్రిస్మస్ పండుగ సంగ్లదర్భంగా స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి క్మిస్మస్ పండుగ కార్యక్రమంలో పాల్గొని క్రైస్తవులకు అండదండలను అందించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో పేద క్రైస్తవులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా కేంద్రంలో లాంఛనంగా ప్రారంభించారు. నేటి నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గంలలో ఆయా చర్చిల ద్వారా క్రైస్తవ సోదరులతో కలిసి గిఫ్ట్ పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఖమ్మం నగరం సహకార్ నగర్ లోని టబర్నికల్ బాప్టిస్ట్ చర్చి, రోటరీ నగర్ లోని గుడ్ షెపర్డ్ చర్చ్, కొత్తగూడెం లోని దైవ కృపా మందిరం, శ్రీనివాస నగర్ లోని మోంట్‌ఫోర్ట్ హై స్కూల్ చర్చ్ నందు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లో ఎర్పాటు చేసిన క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ శుభాకంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. క్రిమ్మస్ సంబురాలను ఘనంగా నిర్వహించుకోవడంతో పాటు, పండుగను సంతోషంగా జరుపుకునే విధంగా క్రైస్తవులకు కొత్త బట్టలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా వెతికిన దొరకదని, అన్ని మతాలకు సమాన ప్రాతినిద్యం కల్పిస్తూ, హైదరాబాద్ లో క్రిస్టియన్ భవన్ నిర్మాణం కొరకు స్థలంతో పాటు, నిధులను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. పేదల అభ్యున్నతికి అనుదినం కృషి చేస్తూ, కేవలం పండుగ కిట్ లను అందించడం మాత్రమే కాకుండా అడగక ముందే అనేక మంది పేదల అభ్యున్నతికి నిధులను మంజూరు చేస్తూ, అనుక్షణం మీకు అండగా ఉంటామన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా సర్వమతాల సమ్మేళనంగా ఉన్న



భారతదేశంలో అందరి అభ్యున్నతిని కాంక్షిస్తు అన్ని మతాలను ఐక్యం చేస్తూ, అందరు సోధరభావంతో మెదిలేలా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక అనేక పండుగలను, రాష్ట్ర పండుగలుగా గుర్తించడం జరిగిందని, ప్రతి క్రిస్మస్ పండుగకు పేద, భీదలకు బహుమతులను పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో 2000 చోప్పున కిట్ లను పంపిణి చేయగా, ఖమ్మం నియోజకవర్గంలో 5వేల కిట్ లను పంపిణి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మొదటి పండుగ క్రిస్టమస్ పండుగ అప్పుడే మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నిశ్చయించుకున్నారని, మతాలకు అతీతంగా ప్రతి పండగలో మన ప్రభుత్వం భాగస్వాములై ఒకే కుటుంబం వలే జరుపుకోవాలి అని అన్నారు. వారి వెంట మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్లు పగడాల శ్రీవిద్య, రావూరి కరుణ, జాన్ భీ, యర్రా గోపి, తహశ్శీర్ శైలజ, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న,ఆర్జేసీ కృష్ణ, టీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, చర్చ్ పస్టర్స్, నాయకులు ఉన్నారు.

# నేటి నుంచే కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లు..!

**-కొత్తగూడెం జిల్లాలో అవసరమయ్యే 16వేల కిట్స్ ను సమకూర్చిన అధికారులు.**

**-రేపు లాంఛనంగా కిట్స్ పంపిణి ప్రారంభించనున్న మంత్రి పువ్వాడ**



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మరో అద్భుత పథకం ప్రవేశపెట్టింది. మాతా శిశు సంరక్షణకు పెద్ద పీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మరో విప్లవాత్మకమైన పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించిన కేసీఆర్ కిట్ సూపర్ హిట్ కాగా, ఇదే స్ఫూర్తితో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లకు రూపకల్పన చేసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి 9 జిల్లాల్లో కిట్లు పంపిణీ చేసేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది.

రూ. 50 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల్లోని గర్భిణులకు పంపిణీ చేసేందుకు సిద్ధమైంది ప్రభుత్వం. గర్భిణులకు వరంగా మరో అద్భుతమైన పథకం ఇది. కామారెడ్డి నుంచి వర్చువల్గా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి హరీశ్ రావు ప్రారంభించనున్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరంలోని ఉదయం 11.00 గంటలకు మాతా శిశు కేంద్రంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లాంఛనంగా కిట్స్ పంపిణి ప్రారంభించనున్నారు. అందుకోసం అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాటు చేశారు. జిల్లాకుఅవసరమయ్యే 16898 న్యూట్రిషన్ కిట్స్(ఏఎన్సీ) అధికారులు సిద్ధం చేశారు.

**న్యూట్రీషన్ కిట్లలో ఉండేవి..**

1. కిలో న్యూట్రీషన్ మిక్స్ పౌడర్.2. కిలో ఖర్జూర.3. ఐరన్ సిరప్ 3 బాటిల్స్.4. 500 గ్రాముల నెయ్యి.5. ఆల్‌బెండజోల్ టాబ్లెట్.6. కప్పు7. ప్లాస్టిక్ బాస్కెట్

# రాష్ట్రంలో 'అలిబాబా నూరు దొంగలు' పాలన

**-బేరసారాల సమితి బీఆర్ఎస్**

**-ఉద్యమకారులు లేకుంటే కేసీఆర్ కుటుంబం ఎక్కడుండేదో..?**

**-కసితో కోట్లాడినం.. అదే కసితో మనకోసం కొట్లాడాలే**

**-ఉద్యమకారుడు చెరుకు సుధాకర్**

**-కూసుమంచిలో సక్సెస్ అయిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక సభ**

(కూసుమంచి-విజయంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో 'అలీబాబా నూరు దొంగలు' రాజ్యమేలుతున్నారని, అందినకాడికల్లా నొక్కి, బొక్కేస్తున్నారని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి ఆరోపించారు. అవినీతి అక్రమాలకు నిలయంగా తెలంగాణ రాష్ట్రం మారిపోయిందన్నారు. అలా సీఎం కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని మార్చేశారని పేర్కొన్నారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ పంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమనేత, తెలంగాణ ఉద్యమాకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో ఐక్యవేదిక సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం కోసం లక్షలాధి మంది ఉద్యమకారులు, యువకులు, చిన్నాపెద్ద తేడా లేకుండా రోడ్లపైకి వచ్చి పోరాటం చేశామని, లాఠీ, తూటాలకు బయపడకుండా వెన్ను చూపించి మరీ పోరుబాట పట్టామని అన్నారు. 1969 లో తెలంగాణ రాష్ట్ర పోరాటానికి ఖమ్మం జిల్లా నాంధి పలికిందన్నారు. అప్పుడు ప్రారంభమైన పోరాటం 2014 వరకు కొనసాగిందని, సోనియా గాంధీ వల్ల బంగారు తెలంగాణ, బ్రహ్మాండమైన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందన్నారు. అలాంటి బంగారు తెలంగాణకు ఫీఠమెక్కిన సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేసిండన్నారు. ముఖ్యంగా కాళ్లేశ్వరం ప్రాజెక్టు గురించి చెప్పుకోవాలంటే మూడు రోజుల పాటు విరామం లేకుండా అక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాల గురించి వివరించవచ్చని అన్నారు. మొదటిగా రూ.36వేల కోట్ల అంచనాలతో ప్రారంభమైన ప్రాజెక్టు నరిమాణం పూర్తైయ్యానాటికి రూ.1.20లక్షల కోట్ల బడ్జెట్ కు దాటిపోయిందన్నారు. ఇంత ఎందుకు పెరిగిందంటే సుమారు 10శాతం కమీషన్ వేసుకున్న రూ.12వేల కోట్లు కమిషన్ వచ్చినట్లేగా అని లాజికల్ గా ప్రజలకు వివరించారు. కాళ్లేశ్వరం పేరుతో భారీగా సొమ్ము కాజేసిన సీఎం కేసీఆర్, అంతే కాకుండా ఇసుక మాఫియా, మందు మాఫియా, గ్రానైట్ మాఫియా, ప్రైవెట్ వైద్యం మాఫియా రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. సామాజిక తెలంగాణ రాష్ట్రం కావాలంటే మరోసారి పోరుబాట తప్పదన్నారు.

**బేరసారాల సమితి బీఆర్ఎస్ : చెరుకు సుధాకర్**

సీఎం కేసీఆర్ అనేక పథకాల పేరుతో భారీగా సంపాధించుకున్న సీఎం కేసీఆర్, ఇప్పుడు జాతీయ స్థాయిలో దోపిడి చేసేందుకు బయలుదేరాడని అన్నారు. రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర పోరాటం పేరుతో చాలా చోట్ల దోపిడిలకు పాల్పడిన సీఎం కేసీఆర్ టీఆర్ఎస్ పేరుతో తెంగాణ రాబాందుల సమితి అని పిలవడంలో తప్పేమి లేదన్నారు. ఇప్పుడు ఢిల్లీలో బేరసారాలు అడేందుకు బేరసారాల సమితి(బీఆర్ఎస్) ఏర్పాటు చేశారని విమ్మర్శించారు. సీఎం కేసీఆర్ హాయంలో తెలంగాణ రాష్ట్రంలో చాలా మంది మంత్రులు దోపడిలు చేస్తున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ పార్టీ సక్సెస్ అయినంత మాత్రానా బీఆర్ఎస్ పార్టీ సక్సెస్ కాదని ఆరోపించారు.

సీఎం కేసీఆర్ ఒక పుడేల్ మహారాజు:విఠల్

సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యే వరకు ఒక తరహాలో రాజకీయం చేశారని, తెలంగాణ వచ్చినతరువాత పుడేల్ అవతారం ఎత్తాడని ఆరోపించారు. అలాంటి వ్యక్తి వల్ల తెలంగాణ రాష్ట్రానికే ప్రమాదమని, ఇక దేశరాజకీయాల్లోకి వెళ్తే దేశానికి మరింత ప్రమాదం పొంచి ఉందని అన్నారు. అలాంటి వ్యక్తులను ఎంత తొందరగా బయటకు పంపిస్తే అంతమంచిదన్నారు. సామాజకి తెలంగాణ కోసం మనమంతా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.

**తెలంగాణ ఉద్యామానికి గుమ్మం 'ఖమ్మం': బత్తుల సోమయ్య**

తెలంగాణ తొలి,మలిదశ ఉద్యామాల్లో విరామం లేకుండా పోరాటం చేశనని,ప్రజల సహాకారంతో మీడియా మిత్రుల సహాకరంతో పోరాటాలు చేసి సక్సెస్ అయ్యామని తెలిపారు. సీఎం కేసీఆర్ ను అమరణ నిరహారదీక్ష సమయంలో అరెస్టు చేసిన పోలీసులు ఖమ్మం జిల్లాకు వస్తే ప్రజలందరు, ఉద్యమాకారులందరు అద్భుతంగా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఉద్యోగాలు బాగుపడతాయని అనుకున్నారని, కానీ తెలంగాణ రాష్ట్రాన్ని నిలువును ప్రైవేట్ వ్యక్తులకు, కార్పోరేట్ శక్తులకు అమ్మేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. అనంతరం కరపత్రాలను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమనాయకులు ప్రథ్వీ రాజ్, తుల్జారెడ్డి, అనంతరుల మధు, షక్ నబీ, బస్సా వేణు, రమాశంకర్, పొనుగొంటి సంపత్ గారు తదతిరులు హాజరయ్యెయ్యారు.

# అతివేగానికి కళ్లెం వేయాలి...



చామంచుల కృష్ణార్జునరావు

**వేగంగా బైకులు నడుపుతున్న యువత...**
**బెంబేలెత్తిపోతున్న పట్టణ ప్రజలు...**
**రణఘణ ధ్వనులతో మారుమోగుతున్న పట్టణాలు...**
**పోలీసులు దృష్టి సారించాలి....**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (విజయం న్యూస్):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అతివేగానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. కుర్ర కారు అతి ఖరీదైన స్పోర్ట్స్ బైక్లను ఉపయోగిస్తూ బాటసారులను హడలెత్తిస్తున్నారు. నిత్యం పట్టణాల్లోనే రద్దీగా ఉన్న సెంటర్లలో అతివేగంగా ద్విచక్ర వాహనాలను నడుపుతూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు, జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగిన ప్రమాదాలు అతివేగం వల్లే జరిగాయని చెప్పుకోవచ్చు పట్టణాలలో వాహనాల వేగానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది సర్కస్లలో ఫిట్ చేసే మాదిరిగా యువత నడిరోడ్డుపై చక్కర్లు కొడుతున్నారు. రోడ్లపైకి రావాలంటే ప్రజలు తిరిగి క్షేమంగా ఇంటికి వెళ్తారా..? అనే గ్యారెంటీ లేకుండా పోతుంది ముఖ్యంగా కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, పట్టణాల్లో యువత రోడ్లపై అతివేగంతో బైక్లను నడిపి ప్రమాదాలకు గురవుతున్నారు. యువత తల్లిదండ్రులు పిల్లల ఇష్టాలకు అనుగుణంగా వాహనాలను కొనివ్వడంతో వారి వేగానికి అమాయకమైన ప్రజలు క్షతగాత్రులవుతున్నారు. పిల్లలకు బైక్లతో పాటు లైసెన్సులో హెల్మెట్లు ఇప్పించకుండా వదిలేస్తూ విచ్చలవిడిగా డబ్బులు ఇవ్వడంతో యువత మద్యానికి బానిసలు అవుతున్నారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా మద్యం సేవించి పట్టణాల్లో తప్ప తాగి తిరుగుతున్నారు పట్టణాల్లో యువకులు కొత్తగా మార్కెట్లోకి వచ్చిన హైస్పీడ్ వాహనాలను కొనుగోలు చేసి వాటికి రణఘణ ధ్వనులను కలిగించే సైలెన్సర్లను వాడుతూ శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్నారు. మణుగూరు పట్టణంలోని పివి కాలనీ, బొంబాయి కాలనీ, మణుగూరు, ప్రధాన సెంటర్లో ద్విచక్ర వాహనాల పై చక్కర్లు కొట్టడం పరిపాటిగా మారింది. వాహనాలపై తప్ప తాగి డ్రైవింగ్ చేయడమే కాక ముగ్గురు లేకుంటే నలుగురు ఎక్కివెళ్తున్నారు. రాత్రి అయిందంటే 8 గంటల నుండి 10 గంటల వరకు శబ్ద కాలుష్యాన్ని కలగజేస్తూ హారన్లు కొడుతూ వీధుల్లో తిరుగుతున్నారు ఈ హైస్పీడ్ వాహనాలకు డేస్బెల్స్ తక్కువ నిష్పత్తిలో ఉండాల్సి ఉంటుంది కానీ కంపెనీ వాహనాలకు ఇస్తున్న సైలెన్సర్లను తీసివేసి అధిక ధ్వని కలిగించే సైలెన్సర్లను వాడుతున్నారు, అంతేకాక మణుగూరు, బొంబాయి కాలనీ, నుండి హనుమాన్ టెంపుల్ వరకు, ప్రతి ఆదివారం బైక్ రేస్లు నిర్వహిస్తున్నారని సమాచారం పోలీస్ అధికారులు స్పందించి స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి లైసెన్స్ లేకుండా తిరిగే వారిపై తప్ప తాగి వాహనాలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో తమిళనాడు రాష్ట్రంలో పోలీసు అధికారులు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి అధిక ధ్వని కలిగించే సైలెన్సర్లు తీసివేసి డోజర్లతో తొక్కించడం జరిగిందని దాంతో ఆ రాష్ట్రంలో పరిస్థితులు మెరుగుపడ్డాయని చెప్పుకోవచ్చు పర్యావరణ పరిరక్షణ చట్టం 1983 (ఇ) షెడ్యూల్ ఎనిమిదవ విభాగం పునరుద్ధరణ చట్టం ప్రకారం ప్రత్యేకించి మోటార్ సైకిల్స్ ను 80 సైకిల్ డేస్ బెల్స్ ఉత్పత్తి ఉండకూడదని గతంలో ఉంది ఇందులో నాలుగు టన్నులు ఉన్న వాహనానికి 85 నుండి 83 డేస్ బెల్స్ వరకు పరిమితి ఇచ్చింది,ఐనా 93 నుండి 112 వరకు డెసిబెల్స్ వాడుతున్నారని గుర్తించిన పర్యావరణ పరిరక్షణ శాఖ 1983 చట్టాన్ని సవరించి 100 డేస్ బెల్స్ మించకూడదని ఆదేశాలు ఇచ్చింది అయినా సరే ఇప్పటికీ 160 డేస్ బెల్స్ వరకు నిష్పత్తి పెరుగుతుందని తెలుసుకున్న ప్రభుత్వం వాటిని నిషేధించాలని ఆదేశించినప్పటికీ నేటి వరకు అధికారులు ఆదేశాలను పట్టించుకున్న పరిస్థితి లేదు. ఇప్పటికైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికారులు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి యువతకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకొని అతివేగంగా వాహనాలను నడిపే వారిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా 100 మించి డేస్పల్ నిష్పత్తిలో వాహనాలను నడుపుతున్న వారి ద్విచక్రవాహనాలను సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



**మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వివరణ...**
**. ముత్యం రమేష్**

మణుగూరు సర్కిల్లో యువత అతివేగంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారని సమాచారం మాకు వచ్చిందని ద్విచక్ర వాహనాలపై మద్యం సేవించి సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దంతో తిరిగిన హెల్మెట్ మరియు వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుని వాహనాలు సీజ్ చేస్తామన్నారు. అలాగే యువత మద్యం గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలని చెడు మార్గాల్లో వెళ్ళరాదన్నారు.

# విద్యార్థుల కోసం నేను సైతం



**అశ్వాపురం, డిసెంబర్ 20, (విజయం న్యూస్)**
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నల్లగట్ల సత్య ప్రకాష్ అధ్యక్షతన విద్యార్థులకు నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ వారి సహకారంతో మంగళవారం ఎంపీపీ ముత్తినేని సుజాత మధ్యాహ్న భోజన సదుపాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కామన్ పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులు అర్ధాకలితో చదువుతూ ఉన్న. విద్యార్థుల ఆకలి కష్టాలు దూరం చేస్తూ, కామన్ పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో విద్యార్థులు సమయం వృధా చేయకుండా మంచి చదువులు చదివి ర్యాంకు రావాలని, విద్యను అభ్యసిస్తున్న 90% విద్యార్థినీ విద్యార్థులు పేద, మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని, మార్చి 14 వ తేదీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత భోజనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో అశ్వపురం ఉప సర్పంచ్ చందు నాయక్, గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు సోమయ్య, లైన్స్ క్లబ్ మణుగూరు జోన్ ఛైర్మన్ దుస్సా సమ్మయ్య, నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ మణుగూరు వ్యవస్థాపక అధ్యక్షులు తార ప్రసాద్ , కళాశాల సీనియర్ లెక్చరర్ సుధాకర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ధ్రువ పత్రాలను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్



**తల్లాడ డిసెంబర్ 21 విజయం న్యూస్:**
తల్లాడ మండల పరిధిలోని గ్రామాలలో మంగళవారం ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్త వివిధ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. తల్లాడ రెవిన్యూ పరిధిలోని నారాయణపురం గొల్లగూడెం గ్రామాలలో తాసిల్దార్ కార్యాలయం నుంచి జారీ చేయబడిన కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, జనన ధ్రువీకరణ,కుల ధ్రువీకరణ, ఓబీసీ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. లబ్ధిదారుల నుంచి ఏమైనా సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చిన సందర్భాల గురించి విచారించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గంటా శ్రీలత, ఆర్ ఐ రాధిక, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రైస్తవ పెద్దలకు దుస్తులు పంపిణీ ఎమ్మెల్యే సండ్ర



**తల్లాడ డిసెంబర్ 21 విజయం న్యూస్:**
తల్లాడ పట్టణంలోని రైతు వేదికలో మంగళవారం క్రిస్టమస్ పండుగ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విచ్చేసి తన చేతుల మీదుగా కొత్త దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ, పట్టణ నాయకులు, అన్ని చేర్చిల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారణకు అర్జీ



**నూగురు వెంకటాపురం, డిసెంబర్ 20(విజయం న్యూస్):-**
వెంకటాపురం మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య కు ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఆధ్వర్యంలో వెంకటాపురం జెడ్పీటీసీ పాయం రమణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు సంయుక్తంగా సోమవారం అర్జీ పెట్టారు. అనంతరం విషయాన్ని వెంకటాపురం మీడియాకు వెల్లడించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పెంపు,పాలెం వాగు కాలువ మరమ్మతులు,రెగ్యులర్ వ్యవసాయ శాఖ,విద్య శాఖ అధికారి నియామకం, గ్రంథాలయానికి నిధులు కేటాయింపు చేయాలని అర్జిలో పేర్కొన్నట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించి కలెక్టర్ సమస్య పరిష్కారణకు హామీ ఇచ్చారన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, మోహన్, నవీన్ పాల్గొన్నారు.

# పదవ తరగతి ప్రత్యేక తరగతులు నిర్లక్ష్యం చేయకూడదు

## – జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని....

**తాడ్వాయి డిసెంబర్ 20 (విజయం న్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలో 2022-23 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షలలో ములుగు జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపే లక్ష్యంతో పదవ తరగతి విద్యార్థులకు ఉదయము, సాయంత్రము అదనంగా గంటసేపు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం డీఈవో పాణిని తాడ్వాయి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందిరానగర్ మరియు కేజీబీవీ తాడ్వాయి పాఠశాలలను పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ సమయంలో ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో 10వ తరగతి అనేది కీలక దశ అని దానిని నిర్లక్ష్యం చేయకుండా పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, మార్కుల కోసం కాకుండా జీవితంలో నిలదొక్కుకునేలా మీ చదువు ఉండాలని తెలిపారు. ఏ రోజు పాఠాలు ఆ రోజు చదవడం పూర్తి చేసుకోవాలని, ఏవైనా పాఠాలు అర్థం కానట్లయితే వెంటనే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ˊరగతుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పునాది అని తెలిపారు. ఉదయము స్టడీ అవర్ నిర్వహించిన అంశాలపై సాయంత్రం విధిగా స్లిప్ టెస్ట్ నిర్వహించాలని, వాటిని కూడా వెంటనే మూల్యాంకనం చేసి తప్పు ఒప్పులను విద్యార్థులకు తెలియజేస్తూ మార్కులను రికార్డులలో నమోదు చేయాలని సూచించారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ తీరును పర్యవేక్షించడానికి మండల విద్యాశాఖ అధికారులతో పాటుగా జిల్లా స్థాయి అధికారులను నియమించడం జరిగిందని వారు జిల్లాలోని ఏ పాఠశాలలనైనా సందర్శిస్తారని, సందర్శన సమయంలో ప్రత్యేక తరగతుల నిర్వహణ సరిగా లేకున్నా, నిర్వహించకున్న తీసుకోబోయేటువంటి శాఖపరమైన చర్యలకు ప్రధానోపాధ్యాయులు మరియు సంబంధిత ఉపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు తెలిపారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని డిసెంబర్ 31 లోగా పదవ తరగతి విద్యార్థుల సిలబస్ తప్పకుండా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాయంత్రం ప్రత్యేక తరగతి పూర్తయిన అనంతరం విద్యార్థులు ఇండ్లకు చేరుకునే వరకు తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు.

# బిజెపి పార్టీ లోకి భారీగా చేరిన యువకులు.....

## బిజెపి తాడ్వాయి మండల అధ్యక్షులు మల్లెల రాంబాబు....



**తాడ్వాయి డిసెంబర్ 20 (విజయం న్యూస్)**

ములుగు జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి అత్యవసర సమావేశం జరుగగా మేడారం గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ పార్టీల నుండి పార్టీల నాయకులు కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షులు మల్లెల రాంబాబు,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హనుమంత రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ ఆధ్వర్యంలో వల్లెపు కిరణ్ , తాళ్లపల్లి లక్ష్మణ్ , మాదరి శ్రీకాంత్ ,ఇర్ప సంతోష్ ,ˉ , లను భారతీయ జనతా పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా పనిచేస్తామని అదేవిధంగా కేసీఆర్ కుటుంబ పాలన అంతం చేయడానికి బీజేపీ ప్రత్యమ్నాయ వ్యవస్థ అని అందుకే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలు, యువతి,యువకులు మేధావులు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా కన్వీనర్ బలరాం, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్,భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి నరేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు యువ మోర్చా జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ పాల్గొన్నారు.

# కంటి వెలుగును విజయవంతం చేయాలి



**ఏన్కూరు, డిసెంబర్ 20 (విజయం న్యూస్)**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు కోరారు. మంగళవారం ఏన్కూర్లో జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ వచ్చేనెల 18 నుంచి అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల దగ్గర, ఆరోగ్య ఉప కేంద్రాల దగ్గర కంటి వెలుగు కార్యక్రమం జరుగుతాయని, 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ కంటి పరీక్షలు చేయడం జరుగుతుందని అన్నారు. రోజుకు 300 మందికి కంటి పరీక్షలు చేయడం లక్ష్యం అన్నారు. ఈ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ వరలక్ష్మి, తాసిల్దార్ ఖాసీం, వైద్యాధికారి పవన్ కేతన్ ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ కార్యాలయానికి ఐదు వేలు వితరణ

**ఏన్కూర్, డిసెంబర్ 20 (విజయం న్యూస్)**

జూలూరుపాడు లోని సిపిఎం పార్టీ కార్యాలయానికి ఆరికాయలపాడు ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు మంగళవారం ఐదువేల రూపాయలను వితరణగా అందించారు. పార్టీ కార్యాలయంలో కుర్చీల కొనుగోలు కోసం ఈ వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి యాస నరేష్, వి వెంకటేశ్వర్లు, గారపాటి వెంకటి, ఏర్పుల రాములు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యం

## -డీఈవో సోమశేఖర్ శర్మ




**ఏన్కూరు, డిసెంబర్ 20 (విజయం న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడమే లక్ష్యమని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ అన్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఏన్కూర్ లో ఉమ్మడి జిల్లాల స్థాయిలో కస్తూరిభ బాలికల విద్యాలయంలో ప్రత్యేక అధికారులకు, వంట వాళ్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. వీరితోపాటు ఏన్కూరు, జూలూరుపాడు మండలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు కూడా ఈ శిక్షణ జరిగింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఎలా నాణ్యతయుతంగా, రుచికరంగా తయారు చేయాలనే అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ... శిక్షణలలో నేర్చుకున్న అంశాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. అనంతరం డీఈవో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సమావేశంలో ట్రైనర్ ఉజ్వల ఝుట్కర్, డైరెక్టర్ సూర్య కుమార్, ఖమ్మం కొత్తగూడెం జిల్లాల జి సి డి ఓ లు ఉదయశ్రీ, అన్నమనేని, ఎంఈఓ లు జయరాజు, వెంకట్ సీఆర్పీలు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ.....

## వినయ్ కుమార్ రెడ్డి ట్రస్టు సేవలు అభినందనీయం.... పినపాక జెడ్పిటిసి దాట్ల సుభద్ర వాసు బాబు....



**మణుగూరు డిసెంబర్ 20 (విజయం న్యూస్):** నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి ట్రస్టు సేవలు అభినందనీయమని పినపాక జెడ్పిటిసి దాట్ల సుభద్ర వాసు బాబు అన్నారు. సోమవారం పినపాక మండలం టి కొత్తగూడెం గ్రామంలో నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి పినపాక జడ్పిటిసి దాట్ల సుభద్ర వాసు బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుభద్ర వాసు బాబు మాట్లాడుతూ... కంప్యూటర్ యుగంలో సైతం మనిషికి దైవచింతన ధార్మిక కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. ఈ కోణంలో ఆలోచించి నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు మణుగూరు హీరో షోరూం యజమాని నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఐదు లక్షల వ్యయంతో టీ కొత్తగూడెం గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ.. వినయ్ కుమార్ రెడ్డి పేరిట ఎన్నో సేవా కార్యక్రమాలు ఇప్పటికే నిర్వహించడం జరిగిందని ఈరోజు ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఆంజనేయస్వామి ఆలయ నిర్మానానికి భూమి పూజ నిర్వహించడం హర్షించదగిన విషయం అన్నారు వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఎన్నో సేవా కార్యక్రమాలు ఇప్పటికే నిర్వహిస్తున్నామని అయినప్పటికీ పుట్టిన ఊరు పై తనకున్న మమకారంతో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణాన్ని చేపట్టేందుకు తాను ముందుకు వచ్చినట్లు తెలిపారు అనంతరం వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మరియు సభ్యులు జడ్పిటిసి సుభద్రవాసు బాబు దంపతులను వీరాపురం రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పాడి దామోదర్ రెడ్డి మరియు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డిని పూల బొకేలు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ట్రస్టు వైస్ ప్రెసిడెంట్ నాసిరెడ్డి భార్గవ రెడ్డి, సభ్యులు నాగిరెడ్డి, అచ్చమ్మ, కృష్ణారెడ్డి, కవిత, వెంకటరమణ గ్రామస్తులు లక్ష్మారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, సంజీవరెడ్డి, లక్కీ వెంకన్న, టిఆర్ఎస్ టీ కొత్తగూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడు తొండపు నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భీమా అవశ్యకతపై ప్రచార జాత




**ఏన్కూర్ డిసెంబర్ 20 (విజయం న్యూస్)**

ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి ఆధ్వర్యంలో మంగళవారం ఏన్కూరు మండలంలో ప్రచార జాతను నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి జీవిత బీమా సంస్థ అందిస్తుందని కుటుంబంపై బాధ్యత గల ప్రతి వ్యక్తి బీమా కలిగి ఉండాలన్నారు. క్లైమ్ డిపార్ట్మెంట్ పి ఆనంద్, డెవలప్మెంట్ ఆఫీసర్ సతీష్, సీనియర్ ఏజెంట్ సిహెచ్ నరసింహారావు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారణకు అర్జీ



**నూగురు వెంకటాపురం, డిసెంబర్ 20(విజయం న్యూస్):-**

వెంకటాపురం మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య కు ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఆధ్వర్యంలో వెంకటాపురం జెడ్పీటీసీ పాయం రమణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు సంయుక్తంగా మంగళవారం అర్జీ పెట్టారు. అనంతరం విషయాన్ని వెంకటాపురం మీడియాకు వెల్లడించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పెంపు,ఎ పాలెం వాగు కాలువ మరమ్మతులు,రెగ్యులర్ వ్యవసాయ శాఖ,విద్య శాఖ అధికారి నియామకం, గ్రంథాలయానికి నిధులు కేటాయింపు చేయాలని అర్జిలో పేర్కొన్నట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించి కలెక్టర్ సమస్య పరిష్కారణకు హామీ ఇచ్చారన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, మోహన్, నవీన్ పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన



ఖమ్మం : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం నగరంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా జయనగర్ కాలనీలో జరిగిన మారం కరుణాకర్ రెడ్డి, ఎలక్ట్రికల్ డీఈ చుంచు రామకృష్ణ నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రాఘవయ్య నగర్ లో జరిగిన నవీన్ నూతన గృహప్రవేశ వేడుకలోనూ పాల్గొన్నారు. అల్లీపురంలో జరిగిన మొగిలి శ్రీనివాసరెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం ఫాస్టర్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరిసోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కొణిజర్ల ఎంపీపీ గోసుమధు, కార్పొరేటర్ మలీదు జగన్, దుంపల రవి, చింతమళ్ల గురుమూర్తి, ఉమ్మినేని కృష్ణ, కానంగుల రాధాకృష్ణ, ఎయిర్టెల్ నరసింహారావు, బి. ఆదిత్య, యువనేత గోపి తదితరులు ఉన్నారు.

# కాంటాల పేరుతో రైతులను నిలువు దోపిడీ



**అశ్వాపురం, డిసెంబర్ 20, (విజయం న్యూస్)**

మండలంలోని సీతారామపురం గ్రామంలో సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం అధికంగా 40కెజిల బస్తాకు41కి బదులుగా 43కెజిలు, అంటే రెండు కిలోలు అదనంగా ఎలక్ట్రానిక్ కాట ద్వారా రైతులను నిలువునా దోపిడీ చేయటాన్ని నిరసిస్తూ మంగళవారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బస్తాకు రెండు కిలోలు అదనంగా అంటే 70 టిక్కిలకు 140కెజిలు ఈ రకంగా ఒక్కో రైతు సుమారు ఎకరానికి 2800 రు పాయలు కోల్పోయిన పరిస్థితి. ఇప్పటి వరకు రైతులు నష్టపోయిన ధనాన్ని తిరిగి మిల్లర్ల నుండి ఇప్పించాలని, అలాగే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.అదేవిదంగా ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న, ఓటిపి విధానం ద్వారా రైతులు తివ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

# యాచవరపు రంగారెడ్డి కోడలు బిందు మరణం అత్యంత భాదాకరం..మాజీ మంత్రి సంభాని

**కల్లూరు డిసెంబర్20 (విజయం న్యూస్)**

కల్లూరు మండలం కొర్లగూడెం గ్రామంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత నేత యాచవరపు రంగారెడ్డి కుమారుడు రాజవర్ధన్ రెడ్డి సతీమణి బిందు ఇటీవల అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది.మంగళవారం వారి స్వగృహం నందు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి,కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ టీపిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి,కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు పెద్దబోయిన దుర్గాప్రసాద్,స్టేట్ ఎస్సీ సెల్ డిప్యూటీ కన్వీనర్ కొండూరు కిరణ్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కీసర



శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపిపి గోపాలస్వామి,నాయకులు లింగపోగు కృష్ణ,పోతురాజు నరేంద్ర,కాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ తొత్తుగా బిజెపి

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల పాటల సిడి ఆవిష్కరణ సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్

ఖమ్మం, డిసెంబర్ 20(విజయంన్యూస్)



దేశాన్ని అన్ని రంగాల్లో తిరోగమన దిశగా బిజెపి తీసుకెళ్తోందని, కార్పొరేట్ తొత్తుగా వ్యవహరిస్తూ పెట్టుబడిదారులకు కట్టబెడుతోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 3వ రాష్ట్ర మహాసభల ఆహ్వానసంఘం అధ్యక్షులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ ఆరోపించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల పాటల సీడీని స్థానిక మంచికంటి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. కార్పొరేట్ కంపెనీలకు విచ్చలవిడిగా రుణమాఫీ చేస్తూ, రైతులు, వ్యవసాయ కార్మికులపై విపరీతంగా భారాలు మోపుతుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు వివిధ బ్యాంకులు చేసిన రుణ మాఫీలను పరిశీలిస్తే విస్తుపోవాల్సి ఉంటుందన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 1.65 లక్షల కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 59 వేల కోట్లు, ఐసిఐసిఐ రూ. 48వేల కోట్లు, ఐడిబిఐ రూ. 33 వేల కోట్లు, హెచ్.డి.ఎఫ్.సి.ఐ. 35,500 కోట్లు, ఇలా దాదాపుగా 32 లక్షల కోట్ల రుణాలను కార్పోరేట్లకు మాఫీ చేసిందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు గ్రోత్ ఇన్సెంటివ్ పేరిట తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడమే కాకుండా వాటిని మాఫీ చేస్తోందని, రైతులకు, పేదలకు మాత్రం అధిక వడ్డీలకు రుణాలిస్తూ అవి చెల్లించలేని పరిస్థితుల్లో వేధింపులకు గురి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, రైతు సంఘం జిల్లా నాయకులు నున్నా నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, పొన్నం వెంకటేశ్వరరావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నామ లక్ష్మీనారాయణ, సదానంద్, రాష్ట్ర నాయకులు దేవేంద్ర, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, బివికె జనరల్ మేనేజర్ యెనిగండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పైసలు... పెద్దలకు భూములా?

ఖమ్మం రూరల్ (విజయంన్యూస్)




మార్కెట్ ఏర్పాటు స్థల సేకరణలో పిట్రోకో జరిగిందని పేదలకు ఏమో పైసలు ఇచ్చి పెద్దలకు భూములను ఇవ్వడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఓ ట్రస్టుకు దారాదత్తం కావలసిన భూములను రైతుల శ్రేయస్సు కోసం ఉపయోగించాలని మద్దులపల్లి సిపిఐ పార్టీ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై పోరాడిందన్నారు . దీంతో తుమ్మల నాగేశ్వరరావు ఆ భూములను మద్దులపల్లి మోడల్ మార్కెట్ కు మంజూరు చేపించారన్నారు. కానీ ఇప్పుడు మార్కెట్ ఏర్పాటు కోసం చేస్తున్న స్థల విస్తరణలో అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. 90 సర్వే నెంబర్లు 18 ఎకరాల భూమి ఉండాల్సి ఉండగా రెవెన్యూ అధికారులు 12 ఎకరాలు చూపించడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి అందులోని మిగిలిన భూమిని కూడా వెలికితీయాలన్నారు. ఇందులో ఓ ముగ్గురు దళితులకు అసైన్ పట్టాలు ఉండగా వారి వద్ద నుంచి తిరిగి ఆ భూములు తీసుకొని 13 లక్షల చొప్పున అందజేశారని అన్నారు. మార్కెట్ విస్తరణ కోసం ఓ ప్రముఖ డాక్టర్ తో పాటు మరి కొంతమంది భూస్వాముల దగ్గర వారి భూమిని తీసుకున్నారన్నారు. అందుకుగాను 96 సర్వే నెంబర్లు వారికి భూమికి బదులు భూమిని కేటాయించడం సరికాదన్నారు .అసైన్దారులకు డబ్బులు ఇచ్చి పలుకుబడి ఉన్న వ్యక్తులకు భూములను ఇవ్వడాన్ని సిపిఐ పార్టీగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ కోసం పక్కనే కొందరు రైతులకు చెందిన 10:30 ఎకరాలు ప్రైవేట్ ల్యాండ్ ఉందన్నారు. దీనిని మార్కెట్ కు ఇచ్చేందుకు రైతులు సముకంగా ఉన్నప్పటికీ అధికారులు తీసుకోలేదన్నారు. కేవలం పెద్దలకు లాభం చేసేందుకే ఈ భూములు తీసుకోలేదు అన్న విషయం స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. ఈ తతంగంలో రెవెన్యూ అధికారుల వైఫల్యాలు కనిపిస్తున్నాయన్నారు .ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి జరుగుతున్న పరిణామాలపై దృష్టి సారించకుండా మార్కెట్ ఏర్పాటులో తన అనుయాములకు కాంట్రాక్టులు, పదవులు ఇప్పించుకోవడం కోసమే చూస్తున్నారని విమర్శించారు. మద్దులపల్లి రెవిన్యూ లో అనేకమంది రైతులు ఎన్ఎస్పి ,రోడ్డు విస్తరణ ,గ్రీన్ఫీల్డ్ హైవే పేరిట విలువైన భూములను కోల్పోయారన్నారు. నష్టపరిహారంగా వారికి డబ్బులను ఇచ్చారే తప్ప ఎక్కడ భూములను ఇవ్వలేదన్నారు. ఇప్పుడు మార్కెట్ ఏర్పాటు కోసం స్థల సేకరణ చేసిన వారికి ఒకవేళ భూములే ఇవ్వాలనుకుంటే మద్దులపల్లి రెవిన్యూ లో విలువైన ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి మార్కెట్ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని అక్కడ ఉన్న భూములను వినియోగించుకోవాలని కోరారు

# సీపీఐ(ఎంఎల్ పంథా రాష్ట్ర కార్యదర్శి రంగన్న అక్రమ అరెస్ట్ ను ఖండించండి

(ఖమ్మం-విజయంన్యూస్)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నాలు పాల్గొంటున్న ప్రజాపంద రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సూర్యాపేట జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్, మరియు 100 మంది నాయకులను అరెస్టు చేసి తిరుమలగిరి పోలీస్ స్టేషన్ తరలించడానికి పౌర సమాజం ఖండించాలని ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు అశోక్ లు పౌర సమాజానికి పిలుపునిచ్చారు. . ప్రజా సమస్యలను పరిష్కరించమని అవకాశం ఇవ్వనీ పరిస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రజా సమస్యల పరిష్కరించరు కలిసి విన్నవించేందుకు అవకాశం ఇవ్వని స్థితిలో ఆందోళనకు దిగితే పోలీసులతో అణిచివేయటం ఏమిటని వారు ప్రశ్నించారు ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన నిర్వహించటం కూడా ప్రభుత్వం సహించడం లేదని వారు అన్నారు. ఇలాంటి నిరంకుశ చర్యలను నిరసించాలని కోరారు పోలీసుల సైతం ప్రజా ప్రతినిధులు చెప్పినట్లు వ్యవహరించి అధికార పార్టీకి కొమ్ము కాయటం సరికాదని వారు అన్నారు ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని పోరాడే హక్కులను కాలరాయటం సరికాదని వారు సూచించారు. రాష్ట్ర నాయకత్వంతో సహా వందలాది మందిపై బనాయించిన తప్పుడు కేసుల్ని ఎత్తివేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు

# రూలింగ్ వన్ టివి న్యూస్ జర్నలిస్ట్ జానిపాషా తండ్రికి మంత్రి పువ్వాడ పరామర్శ...



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం సంకల్ప హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రూలింగ్ వన్ టీవీ న్యూస్ జర్నలిస్ట్, టీయుడబ్ల్యూజే యూనియన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్కె జానిపాషా తండ్రి అఫ్జల్ మియాను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం సాయంత్రం పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రుడైన అఫ్జల్ మియాను పలుకరించి, ధైర్యం కల్పించారు. అనంతరం ఇప్పటివరకు అందిన వైద్యచికిత్స, పలు అంశాలపట్ల వైద్యులు డాక్టర్ గంగరాజు, డాక్టర్ రవికుమార్ల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులను సూచించారు..వారి వెంట సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, తెరాస నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, టిఆర్ఎస్ మైనార్టీ విభాగ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, తెరాస మైనార్టీ నగర్ అధ్యక్షులు శంషుద్దీన్, మైనార్టీ విభాగ నగర కోశాధికారి తాజుద్దీన్ నాయకులు నన్నే పఠాన్ లు తదితరులు పాల్గొన్నారు..

మదర్సాలో అదనపు తరగతి గదులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ. ఖమ్మం నగరం గోల్లగుడెం మదర్సా పాఠశాల నందు నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు, పురిఫైడ్ వాటర్ ప్లాంట్ ను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. మేయర్ పునుకొల్లు నీరజ, అబ్దుల్ రవూఫ్, సుడా చైర్మన్ విజయ్, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ, పగడాల నాగరాజు, తహశ్శీర్ శైలజ, తాజుద్దీన్, షకీనా, యాకూబ్ ఖాన్, అమీరుద్దిన్, ఇస్సాక్, శంషుద్దిన్, రబ్బానీ తదితరులు ఉన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి తుమ్మల



ఖమ్మం రూరల్, , డిసెంబర్ 20:

మండలంలోని కరుణగిరి ప్రాంతంలో ఉన్నం రమేష్ కూతురు, అల్లుడు(నూతన దంపతులు)ను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం పలువురు నాయకులతో కలిసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన తేనీటీ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, రామా శ్రీనివాస్, జొన్నలగడ్డ రవి, బండి జగదీష్, తేజవత్ పంతులు నాయక్, తోట వీరభద్రం, బారి వీరభద్రం, జంగం భాస్కర్, బాణోత్ కృష్ణ, గునిగంటి సురేష్, పాలూరి రమేశ్, చీకటి శ్రీనివాస్, అక్కిరాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో నేడు విజయశంఖారావం

-హాజరుకానున్న మాజీ సీఎం చంద్రబాబు నాయుడు


-లక్ష మందితో సభను విజయవంతం చేయబోతున్నాము

-రాబోయే ఎన్నికల కు చంద్రబాబు ఖమ్మం నుంచే విజయ శంఖారావం పూరించబోతున్నారు

- విజయ శంఖారావం సభ ద్వారా చంద్రశేఖర,బాబు తెలుగుదేశం క్యాడర్ కు దిశానిర్దేశం చేయబోతున్నారు

-విలేకర్ల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)






ఖమ్మం నగరం పసుపుమయమైంది.. సర్ధార్ పటేల్ స్టేడియం పచ్చతోరణమైంది.. ఖమ్మం జిల్లాకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్న సందర్భంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయగా, ఈ సభను సక్సెస్ చేసేందుకు టీడీపీ పార్టీ నాయకులు విశ్వప్రయత్నం చేస్తున్నారు. సుమారు లక్షన్నర జన సమీకరణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ కౌటట్లు, హోర్డింగ్ లు, ప్లెక్సిలను ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతమైన కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం సరిహద్దు వద్ద చంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరీ ముఖ్యంగా వేలాధి మంది జనంను నాయకన్ గూడెం తీసుకెళ్లి అక్కడ నుంచి చంద్రబాబును తోడుకుని భారీ మోటర్ సైకిల్ ర్యాలీగా ఖమ్మం వరకు చేరుకోవాలని ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే కూసుమంచి మండలంలోని కేశ్వాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహాన్ని చంద్రబాబు ప్రారంభించనున్నారు. కాగా అక్కడ టీడీపీ నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఎక్కడ చూసిన ప్లెక్సిలు, బ్యానర్లు వెలవడంతో ఖమ్మం నియోజకవర్గంలో టీడీపీ పునర్వభవం వచ్చే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.

**లక్షన్నర మందితో బహిరంగ సభ : కూరపాటి వెంకటేశ్వర్లు**

తెలంగాణ లో టిడిపి పునర్ వైభవానికి విజయశంఖారావం సభ కలిసి వస్తుందని టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఖమ్మం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల్లో అధికార పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, కనీసం ఒకరు కూడా ఈ ప్రభుత్వంపై ఇష్టంగా లేరని అన్నారు. ఖమ్మంకేంద్రంగా సమరశంఖారావు పూరిస్తామని తెలిపారు. సీఎం కీసీఆర్ ఈ బహిరంగ సభకు హాజరవుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల లో అన్ని సామాజిక వర్గాలు చంద్రబాబుతో కలసి నడవబోతున్నాయని, తెలంగాణ లో టిడిపి కి పునర్ వైభవం ఖాయమని అన్నారు. చంద్రబాబు సభకు జనం స్వచ్ఛందంగా తరలిస్తున్నారని తెలిపారు. సుమారు లక్ష నుంచి లక్షన్నర మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలివస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా టీడీపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామగ్రామానా ముమ్మరంగా ప్రచారం చేశామని అన్నారు. లక్షలాధి కరపత్రాలతో ఇంటింటికి తెలుగుదేశం నినాదంతో ప్రచారం చేశామన్నారు. అలాగే సర్థార్ పటేల్ స్టేడియం మొత్తం పసుపుమయమైందని అన్నారు. జాతీయ రహధారులతో పాటు గ్రామీణ రహదారులు వారి గా పెద్దపెద్ద హెూర్డింగ్, ప్లెక్సిలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రచారాన్ని చూసి ఇప్పటి వరకు నిస్తేజంగా ఉన్నా నాయకులు, కార్యకర్తలు కూడా మేము తెలుగుదేశం పార్టీలోకి వస్తామని చెబుతున్నారని తెలిపారు. ప్రజలందరు పార్టీలకు అతీతంగా రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు, రాష్ట్ర పార్టీ నాయకులు హాజరైయ్యారు.

## పాలేరు నియోజకవర్గంలో 36 నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరు

- ఎమ్మెల్యే కందాళ కు ధన్యవాదాలుతెలిపిన సర్పంచులు, ప్రజలు

(కూసుమంచి-విజయంన్యూస్)



నూతనంగా ఏర్పాటైన పంచాయతీలకు భవనాలు లేవు. అద్దే భవనాల్లోనే ఇప్పటి వరకు పంచాయతీ పరిపాలన కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సర్పంచులు ఇటీవలే పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని కలిసి పంచాయతీలకు నూతన భవన నిర్మాణాలను మంజూరు చేయాలని వినతి చేశారు. కాగా ఈ విషయాన్ని పంచాయతీ రాజ్ మంత్రికి, సీఎం కేసీఆర్ కు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి భవనాల మంజూరు విషయాన్ని కోరగా, స్పందించిన సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా నూతన పంచాయతీలకు భవనాలను మంజూరు చేశారు. అందులో భాగంగానే పాలేరు నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నుండి 36 గ్రామపంచాయతీలకు నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరు చేశారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని పలు గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించుకోవడానికి, గ్రామ సంబంధిత రికార్డులను తదితర సమాచారాన్ని భద్రపరచుకోవడానికి గ్రామపంచాయతీ భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, పంచాయతీరాజ్ శాఖ ఎర్రబల్లి దయాకర్ రావు తమ సిఫారసు మేరకు క్రితం వినతి పత్రాన్ని అందజేయగా పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని 36 గ్రామపంచాయతీలకు నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరైనట్లు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తెలిపారు. దీంతో ఆయా పంచాయతీల సర్పంచులు, ప్రజలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుకి, పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

భవనాలు మంజూరైన పంచాయతీలు ఇవ్వే.. పాలేరు నియోజకవర్గంలో ఖమ్మం రూరల్ మండలంలో ఆరకొడు తండా, బారుగూడెం, గొల్లగూడెం, పొన్నెకల్, కూసుమంచి మండలంలో అగ్రహారం, భగత్ వీడు తండా, బోడియతండా, చేగొమ్మ, ధర్మాతండా, గైగొల్లపల్లి, గొరిళ్ళపాడుతండా, జక్కేపల్లి %ాజ% కాలనీ, నాయకన్ గూడెం, పోచారం, రాజుపేట, రాజుపేట బజార్, లింగారం తండా నేలకొండపల్లి మండలంలో అమ్మగూడెం, అప్పలనరసింహపురం, బైరవునిపల్లి, మంగాపురం తండా, ముఠాపురం, నాచేపల్లి, రాజారంపేట, రాయిగూడెం, సదాశివపురం, అజయ్ తండాలకు నూతన భవనాలను మంజూరు చేశారు. అలాగే తిరుమలాయపాలెం మండలంలో హస్నాబాద్, హైదర్ సాయి పేట, జల్లేపల్లి, ఏలువారిగూడెం, అజ్మీర్ తండా, ఇస్లావత్ తండా, లక్ష్మీదేవిపల్లి తండా, మేకల తండా, పడమటి తండా గ్రామపంచాయతీలకు నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరైనట్లు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తెలిపారు.

## రవాణా శాఖ మంత్రి పువ్వాడ చేతుల మీదుగా ఎంపిజె క్యాలండర్ ఆవిష్కరణ




ఖమ్మం/డిసెంబర్ 20(విజయంన్యూస్)

మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపిజె) క్యాలెండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్. ఈరోజు తన క్యాంపు కార్యాలయం లో ఎంపీజే క్యాలెండర్ ను మంత్రిగారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ గారు ఎంపీజే సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్, సిటీ లైబ్రరీ చైర్మన్ అశ్రిఫ్, ఎంపీజే జిల్లాఅధ్యక్షులు ఖాసిం కార్యదర్శులు సతీష్, జమీల్, కోశాధికారి హకీమ్, టిఆర్ఎస్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, ఎంపీజే సభ్యులు అజీజ్, గఫార్, అహ్మద్, పాషా, హుస్సేన్, చోటు భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరిగే బహిరంగ సభను సక్సెస్ చేస్తాం

- ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను ఎండగడతాం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

- విజయన్ సభకు గ్రౌండ్ ను పరిశీలించిన సీపీఎం నాయకులు



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

అతి త్వరలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభను గ్రాండ్ సక్సెస్ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని, అందుగాను గ్రామగ్రామాన ప్రచారం చేస్తున్నామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తెలిపారు. ఈ బహిరంగ సభకు కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి విజయన్ ముఖ్యఅతిథిగా హాజరువుతున్నారని తెలిపారు. భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేయడంపై ఖమ్మం జిల్లా సీపీఎం పార్టీ దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా ఈనెల 29న ఖమ్మం నగరం ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కాలేజీలో జరగబోతున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను సీపీఎం జిల్లా నాయకులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సభా వేదిక, మీడియా, గ్రీన్ రూమ్ తదితర ఏర్పాట్లపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా లక్షల మంది ప్రజలతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ప్రతి కుటుంబాన్ని పార్టీ కార్యకర్తలు కలిసి బహిరంగ సభకు రావాలని ఆహ్వానం చేసినట్లు తెలిపారు . కేరళ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి ముందు వుందని, కరోనా సమయంలో ప్రజలకు వెన్నుదన్నుగా లెఫ్ట్ ప్రభుత్వం వుంది అని చెప్పారు. విద్యా, వైద్యం రంగాలలో ప్రభుత్వా రంగాన్ని బాగా బలోపేతం చేసింది అని తెలిపారు. ఈ దేశానికి దిక్సూచిగా వున్న కేరళ రాష్ట్రం వుంది అని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం రాబోతున్నారు అని లక్షల మంది ప్రజలు కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై విక్రమ్ తదితరులు పాల్గొన్నారు